# సంస్కృతం
# డిగ్రీ ద్వితీయ సంవత్సరం
# దూత వాక్యం

# दूतवाक्यम्
# "దూతవాక్యమ్" - భాసమహాకవిః

## कविपरिचयः

**काव्येषु नाटकं रम्यम् - नाटकान्तं हि साहित्यम्- इत्यदि वचनानि**
नाटकरचनायाः रामणीयकं साहित्य प्रक्रियासु सर्वोत्कृष्टत्वं च समुष्ट्रोषयन्ति ।।
కావ్యములలో దృశ్యకావ్యం అనగా "నాటకం" ఎంతో అందమైనది.అని "సాహిత్యానికి అంతం నాటకమే" అని మొదలైన మాటలు నాటక రచన యొక్క సౌందర్యాన్ని సాహిత్య ప్రక్రియలలోనాటకానికి గల గొప్పతనాన్ని తెలియజేస్తున్నాయి.

प्रपञ्चसाहित्ये संस्कृतरूपकाणा विशिष्टं स्थानं वर्तते ।

ప్రపంచ సాహిత్యంలో సంస్కృత రూపకములకు అనగా నాటకముకు ఉన్నతమైన స్థానం ఉన్నది.

संस्कृत नाटक प्रपञ्चे प्रथितयशाः
महाकविः भासः
आद्यत्वम् आवहति।

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కీర్తి గడించిన
భాస మహాకవి సంస్కృత నాటక
ప్రపంచంలోనే మొట్టమొదటి వాడుగా
లెక్కింపబడుతున్నాడు

कालिदासादयो महाकवयः भासस्य नाटक कलया अतिमात्रं प्रभाविताः अभवन्

కాళిదాసు మొదలైన మహాకవులు భాస మహాకవి యొక్క నాటక కళానైపుణ్యంతో మిక్కిలి ప్రభావితులైనారు.

ఈ కవి పరిచయంలో ***काव्येषु नाटकम् रम्यम्*** అని ఉన్నది కదా!

పరీక్షలో ***काव्येष रम्यम् किं*** అని అడుగుతారు.

అప్పుడు ***नाटकम् रम्यम्*** అని సమాధానం వ్రాయవలసి

ఉంటుంది. ఈ సమాధానమును సంస్కృత భాషలో

మాత్రమే అనగా దేవనాగరి లిపిలో వ్రాయవలెను.

II.भासस्य समयः अन्येषां प्राचीन
भारतीय मह
कवीनामिव भासमहाकवेरपि कालनिर्णयः
न
सुकरः। అనేకమంది ఇతర భారతీయ
మహాకవులవలె భాస మహాకవి
కాలము నిర్ణయించుటకూడా అంత తేలికైన
విషయము కాదు

क्रीस्तोः प्राक् चतुर्थशताब्दी जातेन
कौटिल्येन कृत
भासविरचित श्लोकस्य समुद्धरणं भासस्य
कौटिल्यादपि
पूर्ववर्तित्वं सुभृशं प्रमाणयति।
క్రీస్తుపూర్వం 4వ శతాబ్దంలో జీవించిన
కౌటిల్యుడు భాసునిచే
రచించబడిన శ్లోకమును ఉదహరించుటచే, ఇతడు
కౌటిల్యుని కంటే కూడా ముందు వాడని
తెలియుచున్నది.

- तथाच महाकविः भासः क्रीस्तोः पूर्वं प्रथमशताब्याः प्राक्तनः इति विद्वांसः अभिप्रयन्ति।
కావున విద్వాంసులు భాసుడు క్రీ.పూ.1వశతాబ్దానికి ముందువాడని భావించుచున్నారు.
- भासस्य जीवनवृत्तमधिकृत्य प्रमाणं किञ्चिदपि न लभ्यते।
భాసుని జీవితమునకు సంబంధించిన వివరములు కొంచెంకూడా లభించడం లేదు.

कुटुम्ब व्यवस्थायामस्य समादरः अविद्यत
ఈ మహాకవికి కుటుంబ వ్యవస్థపై
గౌరవముఉన్నది.

- महाकवेरस्य नाटकेषु भरतवाक्यानुसारेण भासस्य
राष्ट्रीयभावना स्पष्टं प्रतीयते।
మహాకవి భాసుని నాటకములలోని
భరతవాక్యములు
ఆ కవి యొక్క జాతీయ భావనను
స్పష్టపరుస్తున్నాయి

## III. भासस्य शैली:

भासस्य रचना प्रसादगुणालकृता सर्वविध सहृदयरञ्जनी विराजते।

భాసుని యొక్క రచన ప్రసాద గుణముతో కూడినదై అన్ని రకముల ప్రేక్షకుల హృదయాలకు ఆనందము కల్గించుచున్నది.

अस्य लोकोत्तर कल्पनाशक्तिः अद्भुततया विध्यते।

ఇతని లోకోత్తర కల్పనాశక్తి అద్భుతమై విరాజిల్లుచున్నది

कवेरस्य हास्यरसपोषण चणत्वमाधारीकृत्य

“भासो हासः”

इति प्रसिद्धिः समभवत् ।

హాస్యరసమును పోషించుటయందు ఈయనకు

గల నైపుణ్యము

వలన "భాసోహాసః" అని కీర్తించబడినాడు.

सरस्वत्याः दरहासः एराव भासः इति तस्याः

वाचो युक्तेः।

అనగా ఈ మహాకవి సరస్వతీదేవి దరహాసమని

భావము.

IV.भासस्य रूपकाणि : अत्यन्त प्राचीनस्य भासस्य रूपकाणां नामानि अनेकत्र यद्यपि प्रस्तुतानि तथापि तानि रूपकाणि विंशतितम शताब्दी पर्यन्तं प्रकाशावकाशं न अलभन्त।

అతి ప్రాచీనమైన భాసుని యొక్క రూపకముల పేర్లు అనేక చోట్ల ప్రస్తావించబడినప్పటికి 20వ శతాబ్ది వరకు ముద్రించబడలేదు.

**क्री.श.१९१२ संवत्सरे महामहोपैध्याय बिरुदाकिता**

"गणपति शास्त्रि महाशयेन" संशोध्य प्रप्रधमतया मुद्रापितानि
भास विरचितानि "त्रयोदश" रूपकाणि संस्कृत साहित्यजगति
परमाह्लादप्र्रकाणि अभवन् ।

క్రీ. శ 1912వ సంవత్సరంలో "మహామహోపాధ్యాయ" బిరుదాంకితులైన
శ్రీ గణపతి శాస్త్రిగారు భాసుడు రచించిన 13 నాటకములను పరిష్కరించి
ముద్రించారు. అవి సంస్కృత సాహిత్య లోకానికి పరమానంద దాయకాలైనాయి. ఆ రూపకములు ఏమనగా...

1) స్వప్న వాసవదత్తమ్
2)ప్రతిజ్ఞాయోగంధరాయణం
3) అవి మారకమ్
4)బాలచరితమ్
5) పంచరాత్రమ్
6) మధ్యమ వ్యాయోగమ్
7) "దూతవాక్యమ్“
8)కర్ణభారమ్
9) ఊరుభంగమ్
10) దూతఘటోత్కచమ్
11) అభిషేక నాటకమ్
12) ప్రతిమా నాటకమ్
13) చారుదత్తమ్

भासस्य बहुरूपक कर्तृत्वमुद्धिश्य महाकविः
बाणाभट्टः समुपश्लोकयति। - यथा
అనేక రూపకములు రచించిన
భాసమహాకవిని
ప్రశంసిస్తూ మహాకవియైన బాణభట్టు
ఇలాచెప్పాడు.

"सूत्रधारकृतारम्भैः नाटकैर्बहुभूमिकैः ।
सपताकै र्यशोलेभे भासो देवकुलैरिव

భాసుడు అనేక పాత్రలతో విరాజిల్లుచున్న
సూత్రధారుని
వచనములతో ప్రారంభమైన, పతాక
రూపమైన, నాటక
లక్షణములతో కూడిన అనేక
రూపకములను రచించ
అఖండమైన కీర్తిని సంపాదించాడు.

v.प्रस्तुत पाठ्य परिचयः – “दूतवाक्यम्'
"दूतवाक्यम्” इति प्रस्तुत
पाठ्यभागः भास विरचितः। महाभारत
कथाधारित
रूपक विशेषः।
'దూతవాక్యమ్' అను ప్రస్తుత పాఠ్యభాగము
"మహాభారత
కథను ఆధారముగా చేసుకొని రచించబడిన
రూపకము

- सर्वक्षत्रिय संक्षय कारकस्य कुरूपाण्डव युद्धस्य प्राक् श्रीकृष्णन पाण्डवार्थे दुर्योधनसभायां कृतं दौत्यम् अस्य नाटकस्य कथावस्तु वरीवर्ति।

అనేక మంది క్షత్రియుల వినాశనమునకు కారణమైన "కౌరవ పాండవ సంగ్రామమునకు ముందు పాండవుల పక్షమున దుర్యోధనుని సభయందు శ్రీ కృష్ణుడు నెరపిన రాయబారము ఈ రూపకము నందలి ఇతివృత్తము.

नाटक, प्रकरण, भाणादीनां दशविध रूपकाणां
मध्ये “दूतवाक्यमिदं" व्यायोग संज्ञकं भवति।
నాటకము, ప్రకరణము, బాణము మొదలగు దశవిధ రూపకముల విభాగములలో ఈ "దూతవాక్యమ్" - వ్యాయోగము అనే రూపక భేదానికి చెందినది.

रूपकेऽत्र वर्णितं वृत्तम् इतिहास प्रसिद्धम्।
वीररसस्य पोषकः अस्त्रीनिमित्त संग्रमः
अभिवर्णितः
ఈ రూపకంలో కథావస్తువు ఇతిహాస
ప్రసిద్ధమైనది. "వీర రసభరితమైన"
స్త్రీ నిమిత్తముకాని యుద్ధ వర్ణన ఈ
రూపకమునందలి కథా వస్తువు.

Vi. ***कथासङ्ग्रहः***:ఇప్పుడు మనం “దూత
వాక్యమ్" నకు సంబంధించి
సంక్షేపమైన కథను తెలుసుకుందాం.

सुयोधनः युध्दव्यह विचारार्थ मन्त्रशालयां बन्धुपरिवारैःसमाविष्टः।

సుయోధనుడు (దుర్యోధనుడు) యుద్ధ వ్యూహమును గూర్చి ఆలోచించుటకు రహస్య సమావేశ మందిరమునందు బంధుమిత్రులతో సమావేశమయ్యాడు

***भीष्मः कौरवाणां हक्षे सेनाहतित्वन नियुक्तः।***

భీష్ముడు కౌరవుల పక్షమునకు
"సేనాపతిగా" నియమింపబడ్డారు.

तस्मिन् समये पाण्डव प्रेषितः दूतः
श्रीकृष्णः सभामान्दिरं प्रविवेश ।

అదే సమయంలో పాండవులచేత "దూతగా"
పంపబడిన శ్రీ కృష్ణుడు సభా భవనాన్ని
ప్రవేశించాడు


Ravi Varma.
THE RAVI-VARMA-PRESS PICTURE DEPOT.
KRISHNA SHISTHAI. कृष्ण शिष्टाई
BOMBAY.

कच्चुकिद्वारा श्रीकृष्णस्य आगमनं विज्ञाय:

सुयोधनः दुष्टमतिः "द्रौपदी वस्त्रापहरण चित्रं सानन्दं वीक्षमाणः आस्ते ।

కంచుకి ద్వారా శ్రీ కృష్ణుని రాకను గూర్చి తెలుసుకున్న దుష్టబుద్ధియైన సుయోధనుడు "ద్రౌపదీవస్త్రాపహరణ" చిత్రాన్ని ఆనందంగా చూస్తూ ఉన్నాడు

- तद् दृष्ट्वा वासुदेवः अपनीयतां चित्रपटः इततत्यवोचत्
అది చూసి శ్రీ కృష్ణుడు ఆ చిత్రమును
తొలగించమనిఆదేశించాడు.

तदनु श्रीकृष्णः सुयोधनं प्रति “दायार्हौ" राज्यभागः विभज्यतां इति पाण्डवाः विज्ञापयन्ती तिन्यवेदयत् ।

తరువాత శ్రీ కృష్ణుడు పాండవులు
దాయాదులైన తమకు
రావలసిన రాజ్యభాగమును పంచి ఈయమని విజ్ఞాపన
చేయుచున్నారని దుర్యోధనునికి తెలియజేశాడు.

सुयोधनः पाण्डुपुत्रान् निनिन्द ।
దుర్యోధనుడు పాండు కుమారులను నిందించాడు

- तदसहमानं निर्गन्तुमिच्छन्तं श्रीकृष्णं बर्द्ध प्रायतन्त दुश्शसनादयः ।।

అది సహించలేక వెళ్ళిపోతున్న శ్రీ కృష్ణుణ్ణి బంధించటానికి దుశ్శాసనుడు మొదలైన వారు ప్రయత్నించారు.

परन्तु वासुदेवे "विश्वरूपमास्थिते" विभ्रान्ताः सुयोधनादयः किंकर्तव्यता मूढाः जाताः ।
కాని వాసుదేవుడు "విశ్వరూపమును" ప్రదర్శించుటచే విభ్రాంతులైన సుయోధనుడు మొదలైన వారు ఏమీ చేయలేక
దిక్కుతోచనివారయ్యారు.
तदा श्रीकृष्णः विश्वरूपं उपसंहृत्य प्रसन्नः निर्गन्तुमुपचक्रमे।
అప్పుడు శ్రీ కృష్ణుడు విరాట్ రూపాన్ని
ఉపసంహరించుకొని,
ప్రసన్నుడై వెళ్ళిపోవటానికి సిద్ధపడ్డాడు.

- तदा धृतराष्ट्रः तस्य पादयोः पतित्वा पुत्रापालथ
क्षमार्थं प्रार्थयामास। तम् अनुगृह्य वासुदेवः

అప్పుడు ధృతరాష్ట్రుడు అతని పాదములపై పడి తన కుమారుల యొక్క అపరాధమును క్షమించమని ప్రార్థించాడు. శ్రీకృష్ణుడు అతడిని అనుగ్రహించి వెళ్లిపోయాడు. ఇది సంక్షిప్త కథ.

శీర్షిక యొక్క అర్థం :

**दूतस्य वाक्यं (वचनं)  यस्मिन् तत् -**

**दूतवाक्यम् इति व्युत्पत्तिः॥**

దూత యొక్క వచనములతో కూడిన "

రూపకము కనుక

దీనికి "దూత వాక్యమ్" అని పేరు పెట్టారు

अस्मिन् रूपके पात्राणि ఈ నాటకంలోని పాత్రలు

१.सुयोधनः- : సుయోధనుడు - కౌరవముఖ్యుడు

२.वासुदेवः-. : శ్రీకృష్ణుడు - పాండవదూత

३.सुदर्शनः- : సుదర్శనము - శ్రీకృష్ణుని ఆయుధం

४. दृतराष्ट्रः-. : ధృతరాష్ట్రుడు - దుర్యోధనునితండ్రి

५.काञ्चुकीयः- : - కాంచుకేయుడు - దుర్యోధనుని సేవకుడు

दूतवाक्यम् .

భాసమహాకవి విరచితమైన ఈ
“దూతవాక్యం" అనే
నాటకంలో ఆయన యొక్క రచనా శైలి
ఈ నాటకములోని పాత్రల ద్వారా పలికించిన
మాటల వలన మనకు అర్ధమౌతుంది.

ఈ నాటకంలో ముఖ్యంగా శ్రీకృష్ణుని / వాసుదేవుని
సుయోధనుని, ధృతరాష్ట్రుని, కంచుకి పాత్రల ద్వారా
మనం కొన్నింటిని పరిశీలిద్దాం. నాటక ప్రారంభంలో
"नाद्यन्ते सूत्रधारः అని ప్రారంభమై
***मङ्गलादीनी मड.गसमध्यमानि,***
***मड.गलान्तनि काव्यानि प्रधन्ते।***
అని శాస్త్రవచనాన్ని ఆధారం చేసుకొని.

प्राद: पायादुपेन्द्रस्य सर्वलोकोत्सव:सव:।
व्याविद्धो नमुचिर्येन तनुताम्रनखेन खे ।।

ఆకాశంలో తన లేత ఎరుపురంగుగలగోళ్లతో
నముచియనురాక్షసుడు
ఎవనిచేత చీల్చబడెనో అటువంటి సకల
లోకానందకరుడైన శ్రీ మహా
విష్ణువు యొక్క పాదములు మిమ్మల్ని
రక్షించుగాక ! అని మంగళాదితో
ప్రారంభించాడు భాసకవి.
దుర్యోధనుని ఆజ్ఞత్ సేవకుడు రహస్య
సమాలోచన మందిరం సిద్ధం చేస్తున్నాడు
అంటూ సూత్రధారి చెప్పి వెళ్లిపోతాడు
వెంటనే ***काञ्चुकीय:*** ప్రవేశిస్తాడు

ఓ ప్రతీహారులలారా! దుర్యోధన మహారాజుగారు ఆజ్ఞాపిస్తున్నారు. నేడు రాజులందరితో కలసి సమాలోచన చేయునున్నాడు.
రాజులందరినీ ఆహ్వానించమని చెప్పి ప్రతీహారులను ఆదేశిస్తాడు. రాజులందరూ సభ చేసి ఉంటారు

అదే సమయంలో

*काज्तुकि:-दूत: प्राप्त: केशव:*

- కేశవుడు దూతగా వచ్చినాడు. అని చెప్పగా దుర్యోధనుడు వాసుదేవుని అధిక్షేపించును. ఆ సభామండపంలో ఉన్న రాజులందరితో వాసుదేవుడు సభామండపంలో ప్రవేశించగానే ఎవరూ గౌరవించవద్దని చెప్పి శ్రీకృష్ణుని నిందా పూర్వకంగా మాట్లాడుతాడు

పాండవులకు - కౌరవులకు మధ్య సయోధ్య
కుదర్చటానికి
దూతగా వచ్చిన శ్రీకృష్ణుని నిందించి
బంధించటానికి
సిద్ధ పడి ఇలా ఉంటాడు -
“क्षितिरखिलाऽपि भवेत्ममासपन्ना"
నాకు ఈ భూమండలమంతా శత్రు రహితమే
అవుతుంది అని.

శ్రీ కృష్ణుడు సభామండపంలో ప్రవేశించినప్పుడు దుర్యోధనుడు
ద్రౌపతీ వస్త్రాపహరణ చిత్రపటమును తిలకిస్తూ
"राहुवक्त्रान्तरगता चित्रलेखेव शोभते" ||
దుశ్శాసనునిచే అవమానింపబడుచున్న ద్రౌపది
"
రాహువు నోటిలో చిక్కిన చంద్ర లేఖ వలె యున్నది
అని వర్ణించి తన గర్వాన్ని ప్రదర్శిస్తాడు.

# द्रौपदी वस्त्रापहरण



वासुदेवः → अद्यखलु धर्मराजवचनात्
धनञ्जयाकृति
मित्रतया चाहवदर्पमनुक्त ग्राहिणं सुयोधनं
प्रति
मयाप्यनुचित दौत्य समयोऽनुष्ठितः ।।
నేడు ధర్మరాజు ప్రార్ధన మేరకు అర్జునునితో కల
మైత్రి వలనను.
యుద్ధ గర్వముతో కూడిన, హితమును
విననటువంటి
దుర్యోధనుని వద్దకు "
రాయబారము" కొరకు వచ్చి యుంటిని.

"अनुभूतं महद् दु:खं संपूर्णः समयःसच।
अस्माकमपि धर्म्यं यत् दायाद्यं तत्
विभज्यताम् ।।

పాండవులు వనవాసాది దుఃఖమును అనుభవించి,ప్రతిజ్ఞను పూర్తి చేసుకొని తమతకు ధర్మముగా రావలసిన దాయాది భాగమును" పంచిమ్మని కోరుచున్నారు. అని వాసుదేవుడు వివరిస్తాడు

विचित्र वीर्यो विषयी विपत्तिं क्षयंण यातः पुनरम्बिकायाम् ।
व्यासेन जातो धृतराष्ट्र् एष लभेत राज्यं जनकःकथं ते ॥

లౌకిక సుఖములయందు ఆసక్తి గల నీతాత
విచిత్రవీర్యుడు క్షయరోగముచే
చనిపోయాడు.
అప్పుడు అంచికయందు వాసుని ద్వారా
జన్మించిన
మీ తండ్రి ధృతరాష్ట్రుడు రాజ్యానికి
వారసుడెలా అవుతాడు
అలాంటి మాటలు వద్దు అని అంటాడు

वासुदेवः भो सुयोधन । ननु क्षिपसि।
ఓ సుయోధనుడా నీవు నన్ను
తిరస్కరిస్తున్నావు.
दुर्योधनः → आः आभाव्यस्त्वं ।
भवन्दिधैर्नभाषे ।
నీతో మాట్లాడటం తగదు కనుక నీతో మాట్లాడను
అనగానే
वासुदेवः సుయోధనుడు నాతో మాట్లాడటానికి
ఇష్టపడుట లేదు.

ఓయిూధుర్తుడా ! బంధుప్రీతి లేనివాడా! ఓ కాకీ!
వంకరచూపు కలవాడా! ఓ కోతి! నీవలన
కురువంశం వినాశం కాబోతుంది.
भो भो राजानं गच्छा स्तावत्
ఓ రాజులారా రండిపోదాం.
दुर्योधनः – దుశ్శాసన, దుర్మర్షణ, దుర్ముఖ,
దుర్బుద్ధి, దుష్టశ్వరులారా వాసుదేవుణ్ణి
బంధించండి అని ఆజ్ఞాపించాడు

वासुदेवः भवतु पाण्डवानां कार्यमहृथमेव साधयामि ।
भोः सुदर्शन इतस्तावत् ।
పాండవుల కార్యం నేనే సాధిస్తాను.
ఓ సుదర్శనమా ఇటురా


It was the first of its kind weapon
which could be powered by thoughts